

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 312 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 09, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# కేయూ 'ఈసీ'ని రద్దు చేయండి

## కేయూను కాపాడండి

పాలకమండలి నిర్ణయాల్లో అక్రమాలకే పెద్దపీట

కేయూను నిండ ముంచుతున్న దొడ్డిదారి అధికార పదవులు

వీసీ చుట్టూ చక్కర్లు కొడుతున్న అక్రమాల ముఠా..

క్రమక్రమేన కేయూను నాశనం చేస్తున్నారు

అక్రమ హోదాలో ఈసీ కమిటీని నియమించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

పాలకమండలి నిర్ణయాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

కేయూను అవినీతిమయం చేస్తూ ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు

రహస్య నిర్ణయాలతో కేయూను పతనం చేస్తున్న పాలకమండలి సభ్యులు

స్వలాభాలకోసం మారుమోగిపోతున్న అధికార హోదాలు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారం దక్కించుకోవడం కోసం పాటుపడుతూ దక్కించుకున్న అధికారాన్ని కాపాడుకోవడం కోసం ఎంతటి దిగజారుడు పనులకైనా సిద్ధపడడాన్ని తీవ్రంగా విమర్శించాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు.జిఓ ఆర్టి నెంబర్ 113 దివి 04/07/2024 ప్రకారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కార్యాలయం హడావుడిగా,హుటాహుటిన అర్హత లేని సభ్యులతో కూడిన జాబితాను కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా నియామకం చేపట్టి ఉత్తర్వులు విడుదల చేయడాన్ని పూర్తిగా తప్పుపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ హోదాలో ఉత్తర తెలంగాణకు విద్యా దిశా నిర్దేశం చేస్తున్న విశ్వవిద్యాలయానికి అనర్హులతో కూడిన పాలకమండలి సభ్యులను నియమించి క్షేత్రస్థాయిలో తప్పిదానికి పాల్పడ్డ అధికారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.ప్రభుత్వం విడుదల చేసిన ఆర్డర్ను చర్యలు చేపట్టాలని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కు ఆర్డర్ ఆధారంగా ఉత్తర్వులో 2 వ పాయింట్ లో పొందుపరచగా దానిని క్షేత్రస్థాయి విచారణతో అడాప్ట్ చేసుకొని ఆక్ట్ 1991 (ఆక్ట్ 4 ఆఫ్1991)క్లాస్ 18(1) రెండవ తరగతికి చెందిన పాలకమండలి సభ్యులను నిర్ధారించడంలో గత కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు

కాంగ్రెస్ పార్టీ నాకు సంస్కృతి నేర్పింది



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్


జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి. సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్పై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారి, దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరికి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు తెలిపారు. ఈ ఘటనపై దళిత సంఘాలు తీవ్రంగా స్పందిస్తూ పొన్నం వెంటనే క్షమాపణ చెప్పాలి, లేకపోతే ఆయన ఇంటిని ముట్టడిస్తాం అని హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లో మంత్రి పొన్నం ఇంటి వద్ద పోలీసులు భద్రతను పెంచారు. వివాదం పరిష్కార దిశగా సాగేందుకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సయోధ్యకర్తగా రంగంలోకి దిగారు. బుధవారం ఆయన

- మిగతా 2లో..

## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు సిఫార్సు

అదనపు ఫీజుల వసూళ్లపై ఉన్నత విద్యా కమిషన్ చర్యలు

2



## స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెలుచుకుంటాం: మహేశ్ కుమార్ గౌడ్

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో బలమైన వాదనలు వినిపించామని వెల్లడి

బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్న టీపీసీసీ చీఫ్

ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామన్న బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

2



## జూబ్లీహిల్స్‌లో కారు పార్టీ ప్రచార సన్నాహాలు

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ దృష్టి సారించింది. సిట్టింగ్ సీటును ఏ విధంగానైనా నిలబెట్టుకోవాలన్న సంకల్పంతో పార్టీ పూర్తి స్థాయిలో ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్, వ్యూహరచనలో వేగం పెంచింది. నోటిఫికేషన్‌కి ముందుగానే మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడంతో, పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రచార వేగాన్ని మరింత పెంచేందుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లతో వేర్వేరు చర్చలు జరిపి, ప్రచార తీరుపై, రోడ్ షోలు, ర్యాలీలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర సీనియర్ నాయకులతో కేటీఆర్ సమాలోచనలు జరిపారు. కాంగ్రెస్, బీజేపీలకు అవకాశం ఇవ్వకుండా, ఉప ఎన్నికలో బీఆర్ఎస్ విజయం సాధించేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ సీటు ప్రతిష్టాత్మకమైనదని భావిస్తున్న బీఆర్ఎస్, గెలుపు కోసం పార్టీ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో మోహరించేందుకు సిద్ధమవుతోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కేయూ "ఈసీ" ని "రద్దు" చేయండి

మొదటి పేజీ తరువాయి

పాలకమండలి సభ్యుల జాబితా చట్టానికి పూర్తి విరుద్ధమని అనర్హులని తెలిసినప్పటికీ పత్తి సారాంశాన్ని ప్రభుత్వానికి సరైన సమాధానం చెప్పకుండా అనర్హత కలిగిన పాలకమండలి సభ్యులను అధికారిక హోదాలో కొనసాగిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయానికి తీవ్ర మోసం చేశారని పాలకమండలి సభ్యుల నియామకానికి సంబంధించిన చట్టం తెలిసిన మేధావులు తీవ్రంగా విమర్శించారన్నారు.అయినప్పటికీ వాటిని మాత్రం పట్టించుకోకుండా వ్యక్తిగత స్వార్థాలను వ్యక్తిగత అభివృద్ధిని వ్యక్తిగత లబ్ధిదాయకమైన అంశాలను అక్రమ మార్గంలో బలపరుచుకోవడం కోసం నేటి వరకు వాళ్ళనే కొనసాగిస్తూ యూనివర్సిటీ నాశనంలో పాలు భాగస్తులు అవుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం విడుదల చేసిన ఆర్డర్లో కాల పరిమితి లేనప్పుడు అనర్హత హోదాలో అక్రమంగా చొరబడిన ఈసీ మెంబర్లు కేయూను విభిన్న కోణంలో నాశనం చేస్తున్నారని అలాంటి పాలకమండలి కమిటీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దుపరిచి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని కాపాడాలని మేధావులు సూచిస్తున్నారని తెలిపారు.ఇదిలా ఉండగా కేయూ వీసి చుట్టూ చెక్కర్లు కొడుతున్న అక్రమార్కులు పాలకమండలి సభ్యులు క్రమక్రమేన కేయూని ఏర్పడని నాశనంలోనికి నెట్టి వేస్తున్నారని వెల్లడించారు.ఇప్పటివరకు పాలకమండలి సభ్యుల వల్ల కేయూకు ఒరిగిన ఏ ఒక్క చిన్న లాభం లేదని నష్టం మాత్రం 100 శాతం స్పీడులో దూసుకుపోతుందని తీవ్రంగా విమర్శించారు.విద్యార్థుల ఉసురు పోసుకుంటున్న పాలనధికారులు వాళ్ల పనితనంలో తీవ్ర నష్టాలు వాటిల్లుతుండడాన్ని అభివృద్ధి లాగా ప్రచారాలు చేయిస్తున్నారని పేర్కొన్నారు.కొన్ని సందర్భాల్లో విద్యార్థులను చచ్చేదాకా సతాయిస్తామనే విధంగా పాలనాధికారుల తీరు పాలకమండలి సభ్యుల తీరు కొనసాగుతుండడం విశ్వవిద్యాలయ విద్యార్థి మేధావి సంఘం ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.విశ్వవిద్యాలయ పాలన అధికారులకు పాలకమండలి సభ్యులకు ప్రభుత్వం అంటే ఏమాత్రం గౌరవం లేదని విశ్వవిద్యాలయం అంటే ఎంత మాత్రం అభిమానం లేదని వాళ్ళు తీసుకుంటున్న ఒంటెద్దు పోకడ నిర్ణయాల వల్ల విశ్వవిద్యాలయం సమూలంగా నిర్వీర్యం అవుతుందని విమర్శించారు.పూర్తిగా వ్యక్తిగతమైన లబ్ధి కోసమే పాలకమండలి సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా విశ్వవిద్యాలయ పాలన సాగుతుండడం బాధిస్తుందన్నారు.రహస్య నిర్ణయాలతో రాటుదేలిన అక్రమాలను బలపరుస్తూ అనుకూలంగా మారుస్తున్న పాలకమండలి సభ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేయూను కాపాడుతుందా నాశనం చేస్తుందా వేచి చూడాలని తెలిపారు.ఏరి కోరి తెచ్చుకున్న వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డి కేయూ ఎక్కడికి అక్కడ విచ్చిన్నం జరుగుతుండడాన్ని ఏమాత్రం పసిగట్టలేకపోతున్నారని దానిని సవరించడంలో పూర్తిగా విఫలమవుతుండడంతో భజన పరులంతా గుట్టు చప్పుడు కాకుండా వాళ్ల వాళ్ల అక్రమాలను అధికారిక హోదాలో అమలుపరచుకొని లబ్ధి పొందడం వల్ల ప్రభుత్వం క్షేత్రస్థాయిలో బదనామవుతుందన్నారు.ప్రస్తుతం రిజిస్ట్రార్ హోదాలో కొనసాగుతున్న ఆచార్య రామచంద్రం 2014లో అప్పటి వీసీ ఆచార్య వెంకటరత్నం ప్రత్యేక నియామకంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో జాయిన్ అవ్వగా అర్హత లేని సర్వీసులు కలుపుకొని 2012లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయినట్లు ప్రొఫెసర్ పదోన్నతిని తీసుకోవడం విశ్వవిద్యాలయ నియమాలకు పూర్తి విరుద్ధమని తెలిపారు.తనకన్నా ముందు 2001లో రెగ్యులర్ కోర్సులకు విశ్వవిద్యాలయ విభాగాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా లీగల్ హోదాలో నియామకం చేయబడ్డ ప్రస్తుత ప్రొఫెసర్లను పక్కనపెట్టి ఉస్మానియాలో పీజీ చదివాడని ఒక సాకుతో అర్హత లేకున్నప్పటికిని రిజిస్ట్రార్ గా నియమించి తన చేతికి మట్టి అంటకుండా అర్హత లేని వారిందరినీ పాలనాధికారులుగా నియమిస్తూ గత రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, ప్రస్తుత రిజిస్ట్రార్ చె ఆర్డర్లు మంజూరు చేయిస్తూ వీసి తన పబ్బం గడుపుకుంటున్నారని విశ్వవిద్యాలయంలో విపరీతమైన విమర్శలు వస్తున్నాయన్నారు.పాలన అధికారులను నిర్ణయించే క్రమంలో వీసీకి అర్హులెవరో,అనర్హులెవరో,తెలియజేయాల్సిన సన్నిహితులలో దొడ్డిదారిన సర్వీసులలో కొనసాగుతున్న ఇస్తారు మల్లారెడ్డి వెంకట్రామ్ రెడ్డి,సూచనల వల్ల అర్హత లేని వ్యక్తులను ముఖ్యమైన పాలనాధికారులుగా నియమించడం జరుగుతుండడంతో కాకతీయ విశ్వవిద్యాలయంను అనర్హుల చేతుల్లో పెట్టి నాశనానికి దారితీయిస్తున్నారని మండిపడ్డారు.04/2012 నియామకం పూర్తిగా రద్దయిపోయినప్పటికీ పాలకమండలి తీసుకున్న నిర్ణయానికి విరుద్ధంగా అదే అనర్హత హోదాలో సంవత్సరాల తరబడి జీతాలు చెల్లిస్తూ ఉండడమే కాకుండా అధికార పదవులలో కొనసాగిస్తూ అక్రమ వీరుల పరంపరను కొనసాగించడాన్ని ఏమనాలో పాలకమండలి సభ్యులు బహిరంగ ప్రకటన చేయాలని సవాల్ విసిరారు.ఆచార్యులను పెట్టాల్సిన స్థాయిలో అనర్హులను నియమిస్తూ విశ్వవిద్యాలయ పాలనను అక్రమాలకు కేంద్ర బిందువుగా తయారు చేస్తున్న పాలన అధికారులను పాలకమండలి సభ్యులను తక్షణమే తొలగించి విశ్వవిద్యాలయానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ఉన్నపాటుగా కాపాడడం కోసం ఉన్నత స్థాయి విజిలెన్స్ కమిటీని నిర్వహించి విచారణ చేపట్టి పాలన అధికారులు పాలకమండలి సభ్యులు తీసుకుంటున్న అక్రమ నిర్ణయాలపై కఠినంగా శిక్షించి అట్టి పాలకమండలి సమావేశాలను రద్దు పరచాలని డిమాండ్ చేశారు.

**ఇంతటి మోసం ఎక్కడ లేదు..**

వ్యక్తిగత ప్రయోజనాలను బలపరుచుకుంటూ విశ్వవిద్యాలయ అభివృద్ధి సంక్షేమాన్ని పూర్తిగా విడమరుస్తూ తప్పుడు నిర్ణయాలను బలపరుస్తున్న ఆమోదపరుస్తున్న అమలుపరుస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలిని పూర్తిగా రద్దు చేయాలని విద్యార్థులు మేధావులు డిమాండ్ చేస్తుండడం పూర్తిగా సమర్థించాలన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న పాలకమండలి సభ్యులు అనర్హత హోదాలో ఎన్నిక చేయబడినారని మొట్టమొదటగా గుర్తించిన జై భీమ్ పత్రిక కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి నియామకం జరిగిన మరుసటి రోజే అందులోని అనూహ్యమైన తప్పిదాలను లోపాలను అక్రమాలను గుర్తించి పాలకమండలి ప్రశ్నార్థకం అనే ప్రధాన వ్యాసాన్ని ఆధారాలతో సహా రాయడం గమనార్హం కాగా.పాలకిమండలి నియామకం చేపట్టిన విధానం విశ్వవిద్యాలయ నిర్వీర్యానికి దారితీస్తుందని తెలిసినప్పటికీ మొండి వైఖరితో నియామకం చేపట్టిన గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి పాలకమండలి సభ్యత్వానికి అర్హత లేని వాళ్లను నియమించి చేతులు దులిపేసుకోవడంతో ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన గందరగోళంగా మారిపోయి అక్రమాలన్నీ సక్రమం చేయబడుతూ వ్యక్తిగత అభివృద్ధికి ప్రాధాన్యత పెంచుకొని విశ్వవిద్యాలయం మనుగడను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని విద్యార్థులు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారన్నారు.పాలకమండలి సమావేశాలలో పొందు పరుస్తున్న అంశాలు విశ్వవిద్యాలయ చట్ట పరిధికి అనుకూలమైన నియమాలతో అమలుపరచాల్సి ఉంటుండగా విశ్వవిద్యాలయ చట్టాలను ప్రభుత్వ విద్యాశాఖ చట్టాలను పూర్తిగా విడమరుస్తూ అనధికార అర్హత కలిగిన పాలకమండలి సభ్యులు రహస్య నిర్ణయాలతో విశ్వవిద్యాలయాన్ని నాశనం పాలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. పాలక మండల సభ్యులు తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ఏమాత్రం నిజాయితీ లేకపోవడం ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వమే కావాలని విశ్వవిద్యాలయాన్ని నాశనం చేయడం కొరకు అర్హత లేని పాలకమండలి సభ్యులు నియమించి విద్యార్థుల జీవితాలతో విశ్వవిద్యాలయం మనగడతో విద్యా ప్రమాణాలతో అసాంఘిక అవినీతి అక్రమాలను పెంచి పోషించడం కోసం వీళ్లందరినీ నియమించి చెలగాటాలాడుతుందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు.

మరోవైపు దూరవిద్య కేంద్రంపాలన కోసం నియమించబడిన అధ్యాపకులు గాని జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్లు గాని విశ్వవిద్యాలయ అధికార పదవులను అధిరోహించడానికి గాని అనుభవించడానికి గాని పరిపాలించడానికి గాని ఏ విధమైన చట్టబద్ధత లేకున్నప్పటికిని ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా కొనసాగుతున్న ఆచార్య రామచంద్రం కాకతీయ విశ్వవిద్యాలయ నియమాల ప్రకారం రిజిస్ట్రార్ హోదాలో కొనసాగడానికి అర్హతలు సహకరించినప్పటికీ ప్రస్తుత పాలక మండల సభ్యులు రిజిస్ట్రార్ హోదాను పాలకమండలి సమావేశంలో అనుమతించడం వెనకాల ఊహించని అక్రమాల పరంపరను కొనసాగించుకోవాలనే స్వయంకృతాపరాధంతో నిర్ణయాన్ని అమలుపరిచినట్లుగా ఉందని విశ్వవిద్యాలయం మేధావులు భావిస్తున్నారన్నారు.పాలకమండలి సమావేశాలలో తీసుకోబడుతున్న అంశాల పట్ల ఏమాత్రం నిజాయితీ లేదని తప్పుడు పద్ధతిలో పాలకమండలి ఎజెండాలను తీసుకుంటూ వాటన్నిటిని అధికార హోదాలో అమలుపరుస్తూ తీసుకోబడుతున్న నిర్ణయాలలో ప్రతి పాయింట్ పై క్షేత్రస్థాయి కమిటీ వేసి విచారించడంతోపాటు అక్రమాలను సక్రమం చేస్తూ విశ్వవిద్యాలయ ఉనికిని విద్యా ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తున్న పాలకమండలి కమిటీని ప్రభుత్వం తక్షణమే రద్దు పరచి విద్యార్థులకు మేలు చేయాలని అదే తరహాలో తప్పుడు నిర్ణయాలను అన్నిటిని అమలు పరచడం కోసం ఆర్డర్ల రూపంలో చొరవ చూపుతూ అధికార హోదాను దారి మళ్లిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంను తక్షణమే తొలగించాలని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.పాలకమండలి సభ్యులు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఇరువూరు అక్రమాలకు సంబంధించిన ఫైల్లను అన్నింటిని గోప్యంగా అమలుపరుస్తూ విశ్వవిద్యాలయానికి తీవ్ర నష్టం జరిగిస్తుండడాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి పసిగట్టలేకపోతుండడం తన నిజాయితీ గలిగిన పాలనకు మరో కలికితురాయిగా మారిందని విశ్వవిద్యాలయం మేధావులు భావిస్తున్నారన్నారు.ప్రభుత్వానికి విశ్వవిద్యాలయ విద్యార్థుల మీద విద్యా ప్రమాణాల మీద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి మీద ఏమాత్రం ప్రేమానురాగాలు ఉన్నా తక్షణమే పాలకమండలిని రద్దు పరుస్తూ క్షేత్రస్థాయి విచారణ జరిపించి పాలకమండలి సభ్యులు తీసుకుంటున్న అక్రమ నిర్ణయాల పట్ల తగిన చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయ సమాజం ముక్తకంఠంతో వేడుకుంటుంది.లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు పాలకమండలి పాలన అధికారులు కలిసి తీసుకుంటున్న నిర్ణయాల పట్ల రాష్ట్ర గవర్నర్ ను కలిసి చర్యలు చేపట్టే విధంగా విన్నవించే ఆస్కారం ఉందని హెచ్చరించారు.




## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది: కేటీఆర్, హరీశ్ రావు

**ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు దిశానిర్దేశనం**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వ్యాఖ్య**
**ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన**

జై భీమ్ న్యూస్, హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అన్నారు. దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరికి అప్పగించిన పనులకు వారు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని తెలిపారు. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు చేపట్టాలని అన్నారు. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని ఆకాంక్షించారు. ప్రచారం చివరి దశలో రోడ్డు షోలు నిర్వహించాలని నిర్ణయించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు


**కాంగ్రెస్ పార్టీ నాకు సంస్కృతి నేర్పింది**

మొదటి పేజీ తరువాయి

నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ల మధ్య చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేన రెడ్డి, సంపత్ కుమార్, అనిల్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎ నేను కాంగ్రెస్ పార్టీలో పుట్టి పెరిగిన వ్యక్తిని. మా పార్టీ నాకు సామాజిక న్యాయం, సహనశీలత అనే విలువలను నేర్పింది. నేను ఎవరినీ దూషించే ఉద్దేశంతో మాట్లాడలేదు. పత్రికల్లో వచ్చినదాన్ని చూసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధపడినందుకు నేను వ్యక్తిగతంగా క్షమాపణ చెబుతున్నాను. నాకు అలాంటి ఆలోచన లేదు, నేను ఆ ఒరవడిలో పెరగలేదు అని తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ ఎ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పోరాడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మరియు రాహుల్ గాంధీ సూచనల మేరకు 42% రిజర్వేషన్ల సాధన కోసం మేమంతా ఐక్యంగా పనిచేస్తున్నాం. నా సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఎటువంటి విభేదాలు లేవు. కరీంనగర్‌లో మేమంతా కలిసి పెరిగిన వారమే అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు సిఫార్సు

**అదనపు ఫీజుల వసూళ్లపై ఉన్నత విద్యా కమిషన్ చర్యలు**





హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మోహన్ బాబు యూనివర్సిటీ (ఎంబియూ) గుర్తింపును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ (ఎపిహెచ్ఈ ఆర్ఎంసి) ప్రభుత్వంకు సిఫార్సు చేసింది. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల నుంచి అనధికారికంగా రూ.26.17 కోట్లు అదనంగా వసూలు చేసినట్లు విచారణలో తేలడంతో ఈ నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల నుంచి అనధికారికంగా వసూలు చేసిన మొత్తాన్ని 15 రోజుల్లో తిరిగి చెల్లించాలనే ఆదేశాలు జారీచేసింది. అదనంగా యూనివర్సిటీపై రూ.15 లక్షల జరిమానా కూడా విధించింది. కమిషన్ నివేదిక ప్రకారం యూనివర్సిటీలో పారదర్శకత లోపించడం, రికార్డుల తారుమారులు, ఫీజు నిర్మాణం స్పష్టంగా లేకపోవడం, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేయడం వంటి అనేక అవకతవకలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో కమిషన్, యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే యూనివర్సిటీ ఫీజు వివరాలను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించింది. ఇకపోతే, యూనివర్సిటీ యాజమాన్యం ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది. కోర్టు తాత్కాలికంగా విచారణను కొనసాగిస్తూ తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ చర్యతో రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలపై నియంత్రణ చర్యలు మరింత కఠినతరం అయ్యే అవకాశం ఉందని ఉన్నత విద్యా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసన

**ప్లకార్డులతో నిరసన తెలిపిన ఉద్యోగులు**

హైదరాబాద్,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):

భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్. గవాయిపై జరిగిన దాడికి నిరసనగా తెలంగాణ సచివాలయంలో ఆగ్రహావేశం వ్యక్తమైంది. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని జస్టిస్ గవాయి జిందాబాద్', దళితులపై దాడులు ఆపాలి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. సి.జె.ఐ. బిఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం, చట్ట వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ .. బిఆర్. గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తి. ఆయనపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థ, సామాజిక సమానత్వం మీద దాడి చేసినట్లే. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ అని పేర్కొన్నారు. నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు బి.ఆర్. గవాయికి సంఘీభావం వ్యక్తం చేస్తూ, ఆయనకు పూర్తి భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

జై భీమ్ న్యూస్ (వరంగల్/ నర్సంపేట)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిడ్ అలీ, రమేష్, కృష్ణా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది ఉన్నా.. కరెంట్ లేక ఇబ్బందులు






**తాగుబోతుల అడ్డాగా మారిన అంబాల పల్లె దావఖాన!**
**స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రజల డిమాండ్**
**ప్రజల కోసం ఆశల తిప్పలు కొనసాగుతూనే**

**హన్మకొండ జిల్లా (అంబాల) జై భీమ్ న్యూస్**

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆరోగ్య ఆయుష్ కేంద్రం ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ గత నాలుగేళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల వైద్య సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆశతో ప్రారంభమైన ఈ కేంద్రం, ఇప్పుడు నిరాశకు చిహ్నంగా మారింది. ప్రతి రోజూ ఆసుపత్రికి వచ్చే రోగులు చీకట్లోనే చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాన్‌లు, లైట్లు పనిచేయకపోవడంతో పాటు ఔషధాల నిల్వ సక్రమంగా లేకపోవడం వల్ల వైద్యులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక సాయంత్రం అయ్యే సరికి ఈ భవనం తాగుబోతుల అడ్డాగా మారిపోతోందని స్థానికులు చెబుతున్నారు. మద్యం సేవించే వ్యక్తులు కేంద్రం వద్ద గుంపులుగా చేరి హంగామా సృష్టించడం వల్ల రోగులు, సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు పలుమార్లు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నా, కరెంట్ లేకపోవడం వల్ల సేవలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రజా సొమ్ముతో నిర్మించిన ఈ కేంద్రం తాగుబోతుల గూటిగా మారిపోవడం బాధాకరం. ఇక మేము ఆశలతో అలసిపోయాం... అయినా చివరికి స్పందిస్తారని నమ్మకం ఉంది అని గ్రామస్తులు వేదన వ్యక్తం చేశారు.

## ఫిలాటెలి డే సందర్భంగా విద్యార్థుల తపాలా కార్యాలయ సందర్శన



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

ఫిలాటెలి డే సందర్భంగా హనుమకొండలోని షైన్ ఉన్నత పాఠశాల ఎలైట్ క్యాంపస్ రాంనగర్ విద్యార్థులు స్థానిక తపాలా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తపాలా కార్యాలయంలో ప్రదర్శించిన వివిధ పోస్టల్ స్టాంపులను తిలకించి, తపాలా శాఖ అందిస్తున్న సేవల గురించి అవగాహన పొందారు. ఈ కార్యక్రమం ఏఎస్‌పీ మూల రమాదేవి, పోస్ట్‌మాస్టర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు కవిత, రమ, ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఫిలాటెలి డే సందర్భంగా విద్యార్థుల్లో తపాలా సేవల ప్రాధాన్యత, స్టాంపుల సేకరణ హాబీపై ఆసక్తి పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## రూ.20 లక్షల 50 వేల విలువైన గంజాయి పట్టివేత

**పోలీసుల అదుపులో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు**
**వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ పి. నర్సింహారావు**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి సుమారు రూ.20 లక్షల 50 వేల విలువైన 41 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం గురించి హనుమకొండ ఏసీపీ పీ. నర్సింహారావు వివరాలు వెల్లడించారు. పోలీసుల తెలిపిన ప్రకారం ‌‌। పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోచ్‌బెహార్ జిల్లాకు చెందిన రాను హొస్సైన్ (33) మరియు నూర్ మహమ్మద్ మియా (32) అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు కాకతీయ యూనివర్సిటీ పోలీసులు ముచ్చెర్ల క్రాస్ వద్ద వారిని పట్టుకున్నారు. రాను హొస్సైన్ తన గ్రామానికి చెందిన గంజాయి సరఫరాదారు కృష్ణ చంద్ర బర్మన్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, సికింద్రాబాద్‌లో విక్రయించి లాభాలు పొందేవాడని విచారణలో వెల్లడయింది. అతని స్నేహితుడు నూర్ మహమ్మద్ మియాకు ఈ విషయం చెప్పడంతో ఇద్దరూ కలసి రూ.2 లక్షలతో గంజాయి కొనుగోలు చేసి ట్రాన్స్‌పోర్ట్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇద్దరూ 4 అక్టోబర్ 2025న కోచ్‌బెహార్ రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్ వెళ్ళే రైలులో ఎక్కి వస్తుండగా, పోలీసు తనిఖీలు జరుగుతున్నాయని తెలుసుకుని 6 అక్టోబర్ న మహబూబాబాద్ వద్ద దిగిపోయి, బస్సులో హనుమకొండ చేరుకున్నారు. అనంతరం లారీ ఎక్కి సికింద్రాబాద్ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు ముచ్చెర్ల క్రాస్ వద్ద వారిని అదుపులోకి తీసుకొని గంజాయిని సీజ్ చేశారు. నిందితుల వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. ఇతర రాష్ట్రాల నుండి గంజాయి రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఏసీపీ పీ. నర్సింహారావు తెలిపారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఎస్ఐ ఎ. కళ్యాణ్‌కుమార్, పెట్రోలింగ్ సిబ్బందిని అభినందించారు.

## ఆటో కార్మికులకు అండగా ఉంటాం

**కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనిపించినా నిలదీయాలి - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు కాక ప్రజలను మోసం చేసిందని, ఆటో కార్మికుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతీకాత్మకంగా అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ %–%ఫ్రీ బస్ ప్రయాణాలతో ఆటో కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడేమో గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోంది. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు కాలేదు. ఆటో కార్మికులకు రూ.1000, వితంతువులకు రూ.2500, వికలాంగులకు రూ.6000, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని చెప్పినా ఇప్పటికీ ఏ హామీ నెరవేర్చలేదు అని అన్నారు. కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనిపించినా నిలదీయాలి. గ్యారెంటీ కార్డులు చూపి ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఆటో కార్మికులు, కూలీలు, విద్యార్థులు కలసి ఎదుర్కోవాలి. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఆటో కార్మికులకు అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలపాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ దిశగా నడిపిందని, విద్యా%–%ఉద్యోగ రంగాల్లో చరిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీతో చేతులు కలిపి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీస్తోందని, ప్రజలు తిరుగుబాటు చేసే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. కేసులకు భయపడేది లేదు. కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ విసిరారు.

## రాకేష్ లాయర్ పైన దేశద్రోహ కేసు నమోదు చేయాలని సిపిఎం డిమాండ్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పైన ఆర్ఎస్ఎస్ ఆరాచక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, రాకేష్ లాయర్ పైన దేశద్రోహ చట్టం కింద కేసు నమోదు చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా 31వ డివిజన్ మహాత్మా జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల కండువాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ హాజరై మాట్లాడుతూ %–% బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో మతం, కులం, ప్రాంతం పేరుతో విభజన సృష్టిస్తూ ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తోంది. ఒకే మతం, ఒకే ధర్మం, ఒకే సంస్కృతి అనే పేరుతో సనాతన భావజాలాన్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతోంది అని మండిపడ్డారు. అతను ఇంకా మాట్లాడుతూ %–% సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి.ఆర్. గవాయి విష్ణుమూర్తి విగ్రహ పునప్రతిష్ట కేసులో ఇచ్చిన తీర్పుపై ఆర్ఎస్ఎస్ ఆరాచకశక్తి అయిన రాకేష్ లాయర్ చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను అవమానపరిచే విధంగా ఉన్నాయి. ఆయనపై దేశద్రోహ చట్టం కింద కేసు నమోదు చేయాలని, న్యాయస్థానం గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కొనసాగితే దేశ ప్రజలంతా బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశంలో మతం పేరుతో జరుగుతున్న దాడులకు ప్రధానమంత్రి మోడీనే బాధ్యత వహించాలన్నారు. లేనిపక్షంలో సామాజిక, విప్లవ, కార్మిక, విద్య, మేధావి వర్గాల సమిష్టి ఉద్యమాలతో దేశవ్యాప్తంగా పోరాటాలు ముమ్మరం చేస్తాం అని మంద సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దూడపాక రాజేందర్ (కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు), సీ ఐ టి యు నాయకులు ఆలకుంట మల్లయ్య, అయిత మారుతి, నేతగాని భారతి, సుధా మల్ల, ఎండి మైవెల్లి, ఉషయ్య, సారయ్య, సరిత, కేశవరాజు ఉమా, కొయ్యడ ప్రమీల, సుగుణ పోచమ్మ, సరోజన, భాగ్యలక్ష్మి, ఆలూరి శారద, రమ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో ఆర్ట్స్ కాలేజీ ఎంఓయు

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎం ఓ యు) చేయడం జరిగినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ ఎంఓయు ద్వారా ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నగరంలో హనుమకొండ పోస్ట్ ఆఫీస్ లలో పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ఇంటర్షిప్ పొందే అవకాశం కలుగుతుంది. భారత ప్రభుత్వంతో ఆమోదింపబడ్డ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ డిహెచ్ఎస్ హనుమకొండ బ్రాంచ్ ద్వారా ఈ ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ కూడా అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్. జితేందర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తో పాటు ఫిజిక్స్ ఇంచార్జ్ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఏ సరిత, డాక్టర్ బి సరిత, డాక్టర్ ప్రశాంత్ మరియు డాక్టర్ గిరి, ఐపిపిబి సీనియర్ మేనేజర్ ప్రమోద్ పాల్గొన్నారు



## దాదాపు సంవత్సర కాలంగా కటాక్షపూర్ బ్రిడ్జి పనులు నిలిచిపోవడంతో ప్రజలకు, పోలీసులకు అదనపు భారం

**రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు**
**వంతెన పూర్తి కాక ట్రాఫిక్ నియంత్రణలో కష్టాలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ నుండి ఎటూరునాగారం ప్రధాన రహదారి కటాక్షపూర్ వంతెన నిర్మాణ పనులు సంవత్సరం కాలంగా నిలిచిపోయి, ప్రజలకు మాత్రమే కాదు పోలీసులకు కూడా అదనపు భారంగా మారాయి. వంతెన పనులు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాల్సి వస్తుండటంతో ట్రాఫిక్ బారులు తీరని కష్టంగా మారింది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో వాహన రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బందిపై ఒత్తిడి పెరిగింది. వర్షాకాలంలో మట్టి, గుంతలు, నీటి నిల్వల కారణంగా వాహనాలు ఇరుక్కుపోవడం, స్లిప్ అవ్వడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ప్రజల భద్రత కోసం నిరంతరం డ్యూటీ చేయాల్సి వస్తోంది. తాత్కాలిక మార్గాల వద్ద ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేసినా, వాహనదారులు అసౌకర్యం ఎదుర్కొంటున్నారు, అని ఒక ట్రాఫిక్ అధికారుడు తెలిపారు. ఇక పండుగలు, వారాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రమవుతోందని స్థానిక పోలీసులు చెప్పారు. మొత్తం ప్రాంతం ఒక చౌరస్తాగా మారింది. రోజుకు గంటల కొద్దీ ట్రాఫిక్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తోంది అని వారు వివరించారు. వంతెన నిర్మాణం పూర్తయితే ప్రజలకు సౌకర్యం మాత్రమే కాదు, పోలీసు విభాగానికి కూడా భారీ ఊరట లభిస్తుందని వారు పేర్కొన్నారు. స్థానికులు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను వేడుకుంటూ వంతెన పనులు త్వరగా పూర్తి చేయించి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి అని కోరుతున్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

## విద్యార్థుల్లో చైతన్యం కలిగించిన సందేశాత్మక పాటలు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, సుబేదారిలో జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11:45 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డుప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ం యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయించినా లేదా వినియోగించినా 87125 84473 నంబర్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే విద్య ప్రాముఖ్యత, ర్యాగింగ్ నిషేధం, రోడ్డుప్రమాదాల నివారణ, డయల్ 100 సేవలు, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు విశదీకరించారు. సైబర్ నేరాలపై సమాచారం ఇవ్వదలచిన వారు 1930 సైబర్ హెల్ప్‌లైన్ ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళా బృందం పాడిన సందేశాత్మక పాటలు విద్యార్థుల్లో చైతన్యం కలిగించాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు "మత్తు పదార్థాలు, డ్రగ్స్ నుండి దూరంగా ఉంటాం అని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు, బ్లూ కోట్ కానిస్టేబుల్ అధికారులు, కళా బృందం ఇంచార్జి మహిళా ఎఎస్ఐ నాగమణి, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుళ్లు పూల్ సింగ్, హెూమ్ గార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. సుమారు 250 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను ప్రశంసించారు.

# 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలకు ఘన ఆరంభం






## కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చేతులమీదుగా ప్రారంభం

**వరంగల్ జై భీమ్ న్యూస్**

69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ం విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖో-ఖో తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవాణి, జిసిడిఓ ఫ్లొరెన్స్, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి సోనబోయిన సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పిఇటి చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజుబోయిన బిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్%-%19 ఎస్‌జిఎఫ్ సెక్రటరీ నరేడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేశారు.

## మణికంఠ ఫౌండేషన్ సామాజిక సేవలో మరో ముందడుగు

### రక్తదాన సేవలకు సాంకేతికతతో కొత్త రూపం ం 'యు బ్లడ్' డిజిటల్ వేదిక ప్రారంభం

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన మణికంఠ ఫౌండేషన్ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రక్తదాన సేవలను వేగంగా, సులభంగా, సాంకేతికంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'యు బ్లడ్' (యూ బ్లడ్) అనే డిజిటల్ వేదికను ప్రారంభించింది. ఈ వేదిక ద్వారా రక్తదాతలు మరియు రక్త అవసరమైన వారు ఒకే వేదికపైకి రావడం ద్వారా సమయానికి ప్రాణరక్షణ సాధ్యమవుతుంది. ఫౌండేషన్ ఛైర్మన్ ఆరెల్లి మణికంఠ గౌడ్, బీఎస్ఎన్ఎల్ ముఖ్య అకౌంటెంట్ అధికారి వెంకటేశ్వర్లు కలిసి అదనపు డీసీపీ వేముల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, యువతలో రక్తదానం పట్ల అవగాహన పెంపొందించే చర్యలు, సాంకేతికతను ఉపయోగించి రక్తదాన వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ %-% మణికంఠ ఫౌండేషన్ లాభాపేక్షలేని సంస్థ. మేము ప్రజల సేవను జీవిత ధ్యేయంగా స్వీకరించాం. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి సామాజిక సేవను విస్తరించడం, అత్యవసర సమయాల్లో రక్తదాతలను అవసరమైన వారితో కలుపుతూ ప్రాణరక్షణకు తోడ్పడడం మా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'యు బ్లడ్' యాప్ మరియు ఆన్‌లైన్ వేదిక ద్వారా ఎవరైనా రక్తదాతగా నమోదు చేసుకోవచ్చని, అవసరమైన సమయంలో ఆ సమాచారాన్ని సమీప రక్తదాతలకు చేరవేసే విధంగా వ్యవస్థ రూపొందించామని తెలిపారు. "రక్తం ఇవ్వడం అంటే ప్రాణం ఇవ్వడమే. ఈ వేదిక ద్వారా ప్రతీ ఒక్కరికీ రక్తదానం సులభతరం అవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. అదనపు డీసీపీ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ం మణికంఠ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని, డిజిటల్ యుగంలో రక్తదానం వంటి సేవలను సాంకేతికతతో మేళవించడం గొప్ప ఆలోచన అని ప్రశంసించారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదాన సేవలను ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య అవగాహన సృష్టించడంలో ఈ ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా విశేష కృషి చేస్తోంది. అనాథలకు ఆహారం, విద్యార్థులకు విద్యాసహాయం, పేదలకు వైద్యసాయం వంటి కార్యక్రమాలతో మణికంఠ ఫౌండేషన్ ఇప్పటికే గుర్తింపు పొందింది. ఇప్పుడు 'యు బ్లడ్' ప్రారంభంతో ఆ సేవలకు మరింత విస్తృతత లభించింది. సాంకేతికతను ఉపయోగించి సామాజిక సేవను సమాజానికి చేరువ చేయాలనే మణికంఠ ఫౌండేషన్ ఈ ప్రయత్నం సేవా రంగంలో ఒక కొత్త మైలురాయిగా నిలవనుంది.

## 21మందితో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ కమిటీ

అమరావతి,అక్టోబర్8(జై భీమ్ న్యూస్): అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అభివృద్ధి కోసం 21 మందితో సలహా కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కమిటీ ఛైర్మన్‌గా నీతి ఆయోగ్ సభ్యులు వీకే సారస్వత్, కో-ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, కమిటీ సభ్య కార్యదర్శిగా ఎస్ఆర్ఎం గ్రూప్ డైరెక్టర్ నారాయణరావు నియమితులయ్యారు. వీరితో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, హైడ్రోజన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఆర్కే మల్హోత్రా, జాతీయ స్థాయిలో పేరొందిన వివిధ సంస్థల ప్రతినిధులను సభ్యులుగా నియమించారు. జులై 18, 19వ తేదీల్లో అమరావతిలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ తీర్మానాల మేరకు కమిటీని నియమించారు. హైడ్రోజన్, దాని ఉత్పత్తుల ప్రమోషన్ కోసం సలహా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది.

## జూబ్లీహిల్ బరిలో దించండి

**హైదరాబాద్,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల అవ్వడంతో రాష్ట్ర రాజధానిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రముఖ రాజకీయ పార్టీలు నేతలు జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఎవరిని బరిలోకి దించాలా అని చర్చలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేత మాధవీలత జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు సంబంధించి రంగంలోకి దిగారు. బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలిపారు. ఇందుకోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డా. లక్ష్మణ్ ను కలిసినాట్లు ఆమె తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని బీజేపీ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నానని.. ఈ ఉప ఎన్నికలు పార్టీకి చాలా ముఖ్యమైనవని అన్నారు. ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకం, ప్రేమ, అభిమానం విపరీతంగా ఉందని మాధవీలత తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనల వల్ల నష్టం జరిగిందని.. ఇప్పుడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అధిష్ఠానం పరిశీలిస్తున్న అభ్యర్థుల జాబితాలో తన పేరూ ఉందని తెలిసింది.

# వ్యాధి నిరోధక టీకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

### డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఇమ్యూనైజేషన్ పర్యవేక్షణలో ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పరిశీలన



**వరంగల్ జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం, అశోక్ నగర్ లో జరుగుతున్న ఇమ్యూనైజేషన్ సెషన్లను బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమ్యూనైజేషన్ ద్వారా క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, తీవ్రమైన జ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు, నీళ్ల విరోచనాలు, కడుపు నొప్పి, అందత్వం వంటి అనేక వ్యాధులను నివారించవచ్చు అని తెలిపారు. పుట్టినరోజు నుంచే 16 సంవత్సరాల వయస్సు వరకూ పిల్లలకు వయస్సుకు అనుగుణంగా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇవ్వాలని, తల్లిదండ్రులు వైద్య ఆరోగ్యశాఖ అందించే టీకా పట్టికను పాటించాలని సూచించారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా కనిపించే నీళ్ల విరోచనాలు, వాంతులు, జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులను అరికట్టాలంటే వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కలుషితం కాని ఆహారం, తాగునీరు వాడాలని, వ్యాధి లక్షణాలు కనబడిన వెంటనే ఆశా లేదా ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఓఆర్ఎస్ ద్రావణం, తగు చికిత్స తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు తగు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత (అనీమియా) సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా పరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, రమ్య, అంగన్వాడి కార్యకర్తలు భారతి, కౌశల్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో బాణసంచా అక్రమ నిల్వలపై పోలీసులు దాడులు

## రూ.10 లక్షల విలువైన బాణసంచా స్వాధీనం

**భద్రాచలం జై భీమ్ న్యూస్**

దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేస్తున్న గోదాములపై పోలీసులు దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ బృందం, స్థానిక పోలీసుల సంయుక్త కార్యాచరణలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. సమాచారం మేరకు పట్టణ పరిధిలోని నాలుగు వేర్వేరు ప్రదేశాల్లో గోదాములు మరియు నివాస ప్రాంతాల మధ్య భాగాల్లో పెద్ద ఎత్తున బాణసంచాను నిల్వ చేసినట్లు గుర్తించారు. అనుమతులు తీసుకోకుండా వ్యాపారులు ముందుగానే భారీగా బాణసంచాను తెప్పించి నిల్వచేస్తున్నారని పోలీసులు తెలిపారు. దీనితో సుమారు రూ.10 లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. పోలీసులు మాట్లాడుతూ %-% దీపావళి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ప్రమాదం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ దాడులు చేపట్టాం. బాణసంచా నిల్వ చేయాలంటే ప్రత్యేక అనుమతులు తప్పనిసరి. అనుమతి లేకుండా ఇళ్ల మధ్యలో లేదా జనసంచారం ఉన్న ప్రాంతాల్లో బాణసంచా నిల్వ చేయడం ప్రమాదకరం, చట్టవిరుద్ధం" అని హెచ్చరించారు. అదేవిధంగా బాణసంచా నిల్వ చేసే వారు ఫైర్ డిపార్ట్‌మెంట్ మరియు పోలీస్ శాఖల సూచనలు పాటించాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలకూ ప్రభుత్వం సహించదు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పౌరులను హెచ్చరిస్తూ %-% అనుమతి లేని గోదాములు లేదా ఇళ్లలో బాణసంచా నిల్వ చేయడం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. బాణసంచా పేలుళ్ల ప్రమాదం నుంచి జాగ్రత్తగా ఉండాలి. పిల్లల చేతుల్లో బాణసంచా ఇవ్వకుండా పెద్దల పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలి అని ప్రజలకు సూచించారు. దీపావళి సందర్భంగా పట్టణ పరిధిలో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు తెలిపారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక పహారా బృందాలు నియమించనున్నట్లు వెల్లడించారు.



# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి - సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారిని మర్యాదపూర్వకంగా, గౌరవభావంతో స్వాగతించి, వారి సమస్యలను ఓర్పుతో ఆలకించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు. బుధవారం ఆయన పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీల్లో భాగంగా పలు విభాగాలను సమీక్షించారు. స్టేషన్ చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీస్ బృందం గౌరవ వందనం సమర్పించింది. కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను పరిశీలించి, కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అలాగే స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు, రికార్డులు, కేసు ఫైలులను పరిశీలించి సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న ఫైళ్లపై క్షుణ్ణంగా పరిశీలించిన సీపీ, సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. పోలీస్ శాఖలో ఉన్న సమస్యలను కూడా సిబ్బంది ద్వారా తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ %-% ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలి. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా, స్పందనాత్మకంగా వ్యవహరించడం ద్వారా పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రతి ఫిర్యాదు సమాజంపై మన బాధ్యతకు ప్రతిబింబం అని పేర్కొన్నారు. ఈ తనిఖీల అనంతరం సీపీ పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ సంరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకీరాం, ఎస్ఐ పవన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# మందమర్రి మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి జై భీమ్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఉదయం మందమర్రి మండలంలో పలు ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజాసేవల అమలు, సాంకేతిక విద్యా కార్యక్రమాలపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మొదటగా ఆయన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ని సందర్శించి, అక్కడ జరుగుతున్న వృత్తి శిక్షణా కార్యక్రమాలను సమీక్షించారు. అభ్యర్థులతో సంభాషిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక కోర్సులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని సూచించారు. ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలతో భాగస్వామ్యం పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ు ప్రస్తుత కాలంలో టెక్నాలజీ ఆధారిత నైపుణ్యాలు మాత్రమే భవిష్యత్తుకు దారితీస్తాయి. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి శిక్షణా కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుంటే నిరుద్యోగ సమస్యను అధిగమించవచ్చు అని విద్యార్థులను ప్రోత్సహించారు. తరువాత కలెక్టర్ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, రాబోయే పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పరిస్థితి, ఓట్ల లెక్కింపు కేంద్రాల భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకాలు, ఐటీ సదుపాయాలను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఆయన గ్రామ పంచాయతీ కార్యాలయాలు మరియు స్థానిక ప్రభుత్వ భవనాలు కూడా పరిశీలించి, రికార్డుల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, శుభ్రతపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు సమయానికి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ తన పర్యటనలో స్థానిక ప్రజలతో కూడా ముచ్చటించి, ప్రభుత్వ పథకాల అమలుపై అభిప్రాయాలు సేకరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భనలో జిల్లా రెవెన్యూ అధికారి, డి.ఆర్.డి.ఓ ప్రతినిధులు, ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలు తదితర అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు నెల 9న మొదటి విడతలో 5 మండలాల్లోని 64 ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 23 న మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (5 మండలాలు) గీసుగొండ, సంగె%శీ%, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) చెన్నారవుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. సర్పంచ్లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఈ నెల 8వ తేదీన మొదటి విడతలో జిల్లాలోని 5 మండలాలలోని ఐదు జడ్పిటిసి స్థానాలకు నామినేషన్ సేకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 130 ఎంపీటీసీ స్థానాలకు 694 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 303 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 317 గ్రామ పంచాయతీలకు గాను 2754 కూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు , అందులో 69 గ్రామపంచాయతీలలోని 24 వార్డులు క్రిటికల్ గా, 88 గ్రామపంచాయతీల్లోని 780 వార్డులో సెన్సిటివ్ గా, 5 గ్రామపంచాయతీల్లోని 58 వార్డులను హైపర్ సెన్సిటివ్గా గుర్తించి ఎన్నికలు సజావుగా జరుగుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు ఎస్ ఎస్ టి బృందాలు, 22 ఎఫ్ ఎస్ టి బృందాలు (ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున) , 11 అకౌంటింగ్ బృందాలు,11 అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, 2 కాల్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2025మొదటి విడతలో జరిగే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు ఐదు మండలాలకు 23 జోన్లుగా 50 లలో 50 మంది పోలీసు సిబ్బంది ఉండేలా, అదేవిధంగా రెండో విడతలో ఆరు మండలాలలో జరిగే ఎన్నికలకు 29 జోన్లు, 56 రూట్లు, 56 పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. నాలుగో తేదీన జిల్లాలోని ఐదు మండలాలలో జరిగే సర్పంచ్ ఎన్నికలకు 25 జోన్లు, 57 రూట్లు, 57 పోలీస్ బలగాలను, అదేవిధంగా 3వ విడతలో నవంబర్ 8వ తేదీన 6 మండలాలలో జరిగే ఎన్నికలకు 27 జోన్లు 55 రూట్లు 55 పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులోని గోడౌన్ నెంబర్ 8ఏ, 17ఏ, 17బి, 17సి కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు మొదటి విడతలో 1666 (20% రెజర్వ్ తో కలిపి) పెద్ద జంబో బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉండగా 3319 ఉన్నాయని, 564 మీడియం బ్యాలెట్ బాక్స్ లు మొత్తం 3883 సిద్దంగా ఉన్నాయన్నారు. రెండవ విడతలో 3304 బ్యాలెట్ బాక్స్ లో అవసరం ఉండగా 3319 అందుబాటులో ఉన్నాయని,564 మీడియం బాక్సులు మొత్తం 3883 సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన ఎన్నికల ఏమైనా సమస్యల పరిష్కారానికి హెల్ప్ డేస్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంతంగా జరుగుటకు అందరూ సహకరించాలని లెటర్ ఈ సందర్భంగా కోరారు.




## బిసి రిజర్వేషన్లపై ఇంప్లీడ్ పిటిషన్

**హైదరాబాద్,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రిజర్వేషన్ల పెంపు జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే విషయమై సుప్రీంకోర్టులో కేసు వివరాలను సీజే అడిగి తెలుసుకున్నారు. రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టులో తేల్చుకోవాలని సుప్రీంకోర్టు పిటిషన్లను డిస్మిస్ చేసిందని ఏజీ గుర్తుచేశారు. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ను సవాలు చేస్తూ బి. మాధవరెడ్డి, సముద్రాల రమేశ్‌లు పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు ఈ పిటిషన్‌లు వేశారు.

# బెస్ట్ అవైలబుల్ సీట్స్ నిలిపివేతపై విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన





**హన్మకొండ జై భీమ్ న్యూస్**

ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ సీట్స్ (బిఎఎస్) పథకం కింద సీట్లను నిలిపివేయాలనే నిర్ణయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యనభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థులు ఇప్పుడు చదువు కొనసాగించలేని పరిస్థితి నెలకొన్నదని వారు వాపోయారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ముందర విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో చేరి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల సంఘం నాయకులు మహేందర్, అనిల్, తిరుపతి రాజేష్, వినయ్, నరేష్, సాంబయ్య, సమ్యూల్ రాజా రాజేందర్, నీరజ శైల, ప్రభాకర్, వేణుగోపాల్, శేఖర్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... బిఎఎస్ పథకం వల్ల పేద విద్యార్థులు మంచి విద్యను పొందగలిగారు. ఇప్పుడు ఆ అవకాశాన్ని ప్రభుత్వం తస్కరిస్తోంది. ఆర్థిక బకాయిల పేరుతో ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్లను నిలిపివేయడం వల్ల వేలాది మంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేయాల్సిన పరిస్థితి వచ్చింది" అని వాపోయారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ు పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ఈ పథక ఉద్దేశ్యం. కానీ ప్రభుత్వం ఆర్థిక భారమని చెప్పి దానిని నిలిపివేయడం అన్యాయం. విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలని ప్రభుత్వానికి గుర్తు చేయాలనేది మా లక్ష్యం అని అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పలు సామాజిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు కూడా సంఘీభావం వ్యక్తం చేశారు.

**తక్షణ చర్యలకై డిమాండ్..**

ప్రభుత్వం తక్షణమే గత బకాయిలను చెల్లించి, బిఎఎస్ పథకాన్ని పునరుద్ధరించాలని, పేద విద్యార్థులు చదువును కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకో, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా శాంతియుతంగా ముగిసినప్పటికీ, విద్యార్థుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తల్లిదండ్రులు స్పష్టం చేశారు.

# పోషణ మాసం కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జయంతి



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

హనుమకొండ ప్రాజెక్ట్ పరిధిలోని వడ్డేపల్లి సెక్టార్‌లోని 58వ, 60వ డివిజన్‌లలో ఉన్న కుమ్మరి వాడ అంగన్‌వాడీ కేంద్రం (ఏడబ్ల్యుసి), ఎనుగులగడ్డ%-%2 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన డివిజనల్ స్థాయి పోషణ మాసం వేడుకలకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి (డిడబ్ల్యుఓ) జయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1000 రోజుల ప్రాముఖ్యత, పూరక ఆహార ప్రాముఖ్యత, పోషణ, శుభ్రత పద్ధతులు, అలాగే నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత (వాష్) యొక్క ప్రాముఖ్యతపై పాల్గొన్న తల్లిదండ్రులు, మహిళలకు అవగాహన కల్పించారు. తరువాత కమ్యూనిటీ ఆధారిత అన్నప్రాసన, శ్రీమంతాలు వంటి కార్యక్రమాలను నిర్వహించి, పాల్గొన్న వారితో కలిసి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ విశ్వజ, సూపర్వైజర్ రమాదేవి, విజయ, ఏడబ్ల్యుటిలు పాల్గొన్నారు.



# మనువాధిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి : చుంచు రాజేందర్

**రాజ్యాంగం మార్పే కుట్రలో భాగమే ఈ దాడి - డిబిఎఫ్ నాయకులు**




**హసన్ పర్తి (దేవన్నపేట) జై భీమ్ న్యూస్**

భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయాలనే మనువాధ శక్తుల కుట్రలో భాగంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్. గవాయ్‌పై దాడి జరిగిందని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ తీవ్రంగా ఖండించారు. బుధవారం దేవన్నపేట అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ు సుప్రీంకోర్టు ప్రాంగణంలో మనువాధ ముసుగులో ఉన్న లాయర్ రాకేష్ కిషోర్ చేసిన ఈ దాడి భారత రాజ్యాంగంపై చేసిన దాడికన్నా తక్కువేమీ కాదు. అలాంటి మనువాధులపై దేశద్రోహం కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో దళితులు, బహుజనులు రక్షణ కోల్పోతున్నారని, కులరక్కసి న్యాయవ్యవస్థలోకీ చొరబడి నాట్యం చేస్తోందని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాషాయీకరణ పేరిట కొన్ని శక్తులు దేశంలో మత విభజనకు పాల్పడుతున్నాయి. పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మనువాధుల పంజా నుండి రక్షించుకోవాల్సిన సమయం వచ్చింది అని పిలుపునిచ్చారు. రాకేష్ కిషోర్‌పై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ 65వ డివిజన్ అధ్యక్షుడు ఇసంపల్లి కిరణ్, రజక సంఘ నాయకుడు పోలేపల్లి సదానందం, డిబిఎఫ్ నాయకులు సుందర్, రాజు, చుంచు కృష్ణ, పవన్ రాజు, కుమారస్వామి, సందేల పాల్సన్, చంటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి ఏసీపి జగన్

**నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందించిన ఎసిపి**




**ఉస్మానియా యూనివర్సిటీ (జై భీమ్ న్యూస్)**

ఇటీవల ఎన్నికైన నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఎసిపి జగన్ అభినందించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు రాజు నేతృతంలో క్లబ్ అధ్యక్షులు గణేష్ ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, ఫణింద్ర చారి, ప్రధాన కార్యదర్శి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, సమక్షంలో క్లబ్బు సభ్యులు ఏసీపి కార్యాలయంలో ఏసీబీ జగన్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్లబ్బు సభ్యులను ఏసీపి జగన్ శాలువతో సత్కరించి అభినందించి మాట్లాడారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రజా సమస్యలపై దృష్టి చారించి ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. హక్కులు  చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. చట్టాలు తెలిసినప్పుడే ప్రశ్నించగలుగుతారని అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వం గౌడ్, రాజు, పనింద్ర చారి, జాఫర్, విజయ్, తిరుమలరెడ్డి, వెంకట్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలుతో పాలనలో కీలక మార్పులు - కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం%-%2005 కీలక పాత్ర పోషించిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి ఇరవై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, అక్టోబర్ 5 నుండి 12వ తేదీ వరకు జరుగుతున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల భాగంగా జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %-% 2005కి ముందు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన వివరాలు, పథకాల సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండేది కాదు. కానీ సమాచార హక్కు చట్టం అమలుతో పాలనలో పారదర్శకత పెరిగి, ప్రజలలో నమ్మకం పెరిగింది. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలో బాధ్యతా భావం పెరిగి, ప్రజలకు సమయానికి సమాచారం అందించే సంస్కృతి ఏర్పడింది అన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ పీఐఓలు, ఏపీఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కోరిన సమాచారాన్ని సమయానికి అందజేయడం ద్వారా ప్రభుత్వ పారదర్శకత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. అదనంగా, హనుమకొండ జిల్లా కలెక్టరేట్ పీఐవో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరచినందుకు కలెక్టర్ స్నేహ శబరీష్ అభినందనలు తెలిపారు. సమావేశం అనంతరం అధికారులు, పీఐవోలు, ఏపీఐవోలు కలెక్టర్ సమక్షంలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం నిపుణుడు ధరమ్ సింగ్ చట్టంలోని ప్రధాన అంశాలు, దరఖాస్తు విధానం, పీఐఓ %-%ఏపీఐఓల బాధ్యతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ, చట్టం అమల్లోకి వచ్చి ఇరవై ఏళ్లు పూర్తవుతున్న సందర్భంలో డివిజన్, మండల స్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, పీఐఓలు, ఏపీఐఓలు తదితరులు పాల్గొన్నారు.




# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు






**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, అక్టోబర్ 14 నాడు అపీళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాకు సంబంధించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ గురించిన వివరాలు వెల్లడిస్తూ జిల్లాలో మొదటి విడతలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొదటి విడతలో ఆరు మండలాల్లో ఆరు జడ్పిటిసి స్థానాలకు, 67 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలియజేయగా రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదుణి స్పందిస్తూ నామినేషన్ల స్వీకరణ, బందోబస్త్, తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రశాంతంగా సాగేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈఓ రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు

**హైదరాబాద్,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు÷-టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన

**తూముకుంట మున్సిపాలిటీలో పరిశీలన**

**నాలాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశం**





**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

ప్రజావాణి ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తూముకుంట మున్సిపాలిటీలో పర్యటించారు. దేవరాయాంజాల్ విలేజ్ లో సర్వే నంబర్ 135, 136లలో రహదారిలో ఆటంకాలు కలిగిస్తున్న వివాదంపై హై కోర్టు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. అదే మార్గంలో కొత్తగా కోర్టు భవనం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వస్తున్న క్రమంలో రహదారిని వెంటనే పునరుద్ధరించాలని స్థానిక మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరాయాంజాల్ విలేజ్లోని వరద కాలువ ఆక్రమణలను పరిశీలించారు. వరద కాలువ వాస్త వెడల్పు ఉండేలా... తుర్కవాణి కుంట నుంచి దేవరాయాంజాల్ చెరువుకు వెళ్లే వరద కాలువ కబ్జా కావడంతో 4 కాలనీలు నీట మునుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసారు. గ్రామ రికార్డ్స్, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్.ఆర్.ఎస్. సి మ్యాపుల ఆధారంగా గతంలో ఎంత విస్తీర్ణంలో ఉండేదో చూసి. ఆక్రమణలు తొలగించి వరద కాలువను పునరుద్ధరించాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. తర్వాత తూముకుంట విలేజ్లోని వాసవి సుచిర్ ఇండియా లేపుట్లో నాలా కుంచించుకుపోవడాన్ని హైడ్రా కమిషనర్ పరిశీలించారు. దేవరాయాంజాల్ చెరువు, పోతాయిపల్లి చెరువు నుంచి గుండ్లకుంట చెరువుకు వెళ్లే వరద కాలువ వాస్తవ వెడల్పు కొనసాగించకుండా నిర్మించడాన్ని పరిశీలించారు. 9 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన నాలా 2 మీటర్లకే పరిమితం చేయడం వల్ల అదే వెంచర్లోని ప్లాట్లతో పాటు పై భాగంలో ఉన్న నివాసాలు కూడా మునిగిపోతున్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవల వర్షాలకు నీట మునిగిన వీడియోలు చూపించారు. ఓపెన్ నాల ఉండాల్సిన చోట పైపులు వేయడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెప్పారు. ఇరిగేషన్, హెచ్.ఎం.డి.ఏ, ముంచిపాలిటీ అధికారులతో పాటు వెంచర్ యజమానులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపుతామని కమిషనర్ హామీ ఇవ్వడంతో స్థానికులు ఊరట చెందారు. హైడ్రా అదనపు కమిషనర్ ఎన్. అశోక్ కుమార్ , హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య తో పాటు హైడ్రా అధికార కమిషనర్ ఏ.వి రంగనాథ్ వెంట ఈ పర్యటనలో ఉన్నారు.

# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు

**బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు**

**మంటల్లో ఆరుగురు దుర్మరణం**

**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

**కోనసీమ,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటు న్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# కే.యూలో బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కే.బాలగోపాల్ 15వ స్మారక ఉపన్యాసం






**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

ముఖ్యఅతిథిగా హాజరైన నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ శ్రీకృష్ణ దేవా రావు 21వ శతాబ్దపు ప్రత్యేక వ్యక్తీ, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కే. బాలగోపాల్" అని హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీకృష్ణదేవరావు అన్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అద్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో అక్టోబర్ 8 వ తేది (బుధవారం) ఉదయం నిర్వహించిన "డాక్టర్ కే. బాలగోపాల్ 15 వ స్మారక ఉపన్యాస కార్యక్రమం లో, డాక్టర్ కే. బాలగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, అతిధులు ను ఉద్దేశించి "కన్సిట్యూషనాలిసాషన్ అఫ్ క్రిమినల్ జస్టిస్ " అనే అంశం పై స్మారక ఉపన్యాసం చేసారు, ఎన్నో ఆర్టికల్స్, కేసు లను ఉదహరించారు, రాజ్యాంగవాదం లోతైనది అన్నారు, రోజు వారి వ్యవహారాలలో రాజ్యాంగ వాదం ఉంది అన్నారు, పవర్ రెగ్యులేట్ కావాలి అన్నారు, నేర నియంత్రణ, నేర ప్రక్రియ మధ్య సంఘర్షణ ఉంది అన్నారు, చట్ట సంబందిత వ్యక్తుల, పోలీస్ వ్యక్తుల మధ్య సంఘర్షణ ఉంది అన్నారు, క్రిమినల్ జస్టిస్ నిర్వహణ లో పోలీస్ మొదటి ఏజెన్సీ అన్నారు, నేర నియంత్రణ చట్టం కాగితలపైనే అని అన్నారు, ఖైదీల హక్కుసంస్కరణలను, జైలు ల , పోలీస్ లలో సంస్కరణలు అవసరం అన్నారు, కంటి తుడుపు చర్యగా ఉండవద్దు అన్నారు, రెడ్ క్రాస్ కుడా ఎన్నో ఉదహరించింది అన్నారు, జైళ్ళు లు అండర్ ట్రైల్స్ తో నిడుకున్నాయి అన్నారు, నోటీసు తరువాతే అరెస్ట్ అందుకు ఇక్కడ లీగల్ ఎయిడ్ ఆవశ్యకత, న్యాయవాది ఆవశ్యకత అవసరం చాల ఉంది అన్నారు, టెక్నాలజీ తో ఇంటేగ్రేట్ జరగాలి అన్నారు, అందుకు అవసరమైన నిపుణుల ఆవశ్యకత ఉన్నది అన్నారు, డిజిటల్ ఫోరెన్సిక్ కుడా ప్రధాన భూమిక అన్నారు, సమయానికి సరైన డేటా పబ్లిష్ కావాలి అన్నారు, ఆచార్య జి హరగోపాల్ మాట్లాడుతూ బాలగోపాల్ దృక్పదం సమాజం కేంద్రం గా ఉంటుంది అన్నారు, నేటి యువత ఆయన స్పూర్తిని కొనసాగించాలి అన్నారు, పుస్తక పఠనం తగ్గటం బాధాకరం అన్నారు,డాక్టర్ బాల గోపాల్ ఉత్తమ విద్యార్థి అని అన్నారు, ఆచార్య వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ లో అడుగిడుతున్న సందర్బం లో స్మారక ఉపన్యాసం నిర్వహించడం అబినందనియం అన్నారు, ఆయన రచనలు జన బాహుళ్యానికి సంబందించింది అన్నారు, అయన ఎపుడు ప్రజాస్వామ్యం దృష్టి తో విషయాన్నీ పరిశీలించాలి, ఆసక్తి, ప్రశ్నించే మనస్తత్వం, జీవితం లో ఒక భాగం కావాలి అన్నారు, అయన రచనలు డిజిటల్ వేదికల లో అందుబాటు లో ఉన్నాయి అన్నారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లో స్మారక ఉపన్యాస ల ద్వార ప్రేరణ కలిగించటం, విద్యార్థులు లో ప్రేరణ అవసరం ఉంది అన్నారు, డాక్టర్ బాలగోపాల్ పూర్వ విద్యార్థి గా, పూర్వ అధ్యాపకుడుగా విశ్వవిద్యాలయం లో భాగం ఐయ్యారు అన్నారు, డాక్టర్ బాల గోపాల్ రచనల కు సంబందించిన పుస్తకాలను విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధలయంకు బాలగోపాల్ సతీమణి వసంత లక్ష్మి అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం స్మారక ఉపన్యాస కర్త ను సభకు పరిచయం చేశారు, ఈ కార్యక్రమం లో విశ్రాంత ఆచార్యులు, బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు,అతిధులు పాల్గొని బాలగోపాల్ కి నివాళి అర్పించారు, ప్రజా సంబందాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు సంయోజకులు గా వ్యవహరించారు.

# పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

## బాధితులకు అండగా ఉంటామని ప్రకటన

**అమరావతి,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# మా ఓపికను పరీక్షించవద్దు

**పిటిషన్లపై హైకోర్టు అసహనం**

**హైదరాబాద్,అక్టోబర్8(జై భీమ్ న్యూస్) :**

పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు. లంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో బుధవారం కీలక విచారణ సాగింది. బీసీల్లో వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో, విచారణ వాడివేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున లాయర్ సుదర్శన్ వాదనలు వినిపించారు. అయితే, నిరంతరం అదే అంశాలను పునరావృతం చేస్తూ కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని హైకోర్టు హెచ్చరించింది. ఇది చివరి విచారణ కాదు. అన్ని అంశాలను ఒకేసారి ప్రస్తావించవద్దు. మా ఓపికను పరీక్షించకండని కోర్టు స్పష్టం చేసింది.

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

**జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు**

**ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా**

**న్యూఢిల్లీ,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హాలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. జోహో రూపొందిన మెసేజింగ్ యాప్ 'అరట్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ ఇంతకుముందు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అరట్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాప్‌ను విపరీతంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. యూజర్ల ప్రైవసీ కోసం త్వరలోనే 'అరట్టై'లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని జోహో సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు తాజాగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో సమాచార గోప్యతపై పెద్దఎత్తున చర్చ జరుగుతోన్న సమయంలో ఈ స్పందన వచ్చింది.


# వరుస లాభాలకు బ్రేక్

**నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు**

**న్యూఢిల్లీ,అక్టోబర్8(జై భీమ్ న్యూస్):**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాలతో ముగిసాయి. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. క్యూ2 ఫలితాల సీజన్ త్వరలో ప్రారంభం కానుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఐటీ, కన్జ్యూమర్ డ్యూరబుల్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఉదయం 81,899.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే 82,257.74 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇలా రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 153.09 పాయింట్ల నష్టంతో 81,773.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 62.15 పాయింట్ల నష్టంతో 25,046.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4043.76 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

# కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం





### సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం. నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం. రిషబ్‌లో ఉత్సాహం అనంతం. అతడు నటిస్తుంటే, మొత్తం సెట్ దాన్ని ఫీలయ్యేది. ముఖ్యంగా గులిగా కనిపించే ఎమోషనల్ సీన్స్ ఒకట్రెండు టేక్స్‌లోనే ఓకే చేయాలి. లేకపోతే, అన్నిసార్లు ఆ స్థాయి భావోద్వేగాలు రావని అన్నారు. యువరాణి కనకవతి గుర్రంపై వచ్చే సన్నివేశం తెరకెక్కించడం మాకు కాస్త కష్టమనిపించింది. ఆ లొకేషన్ అడవిలో చాలా దూరం. కొత్తపుర నుంచి దాదాపు గంటన్నర పాటు ప్రయాణం చేయాల్సివచ్చేది. మరో అరగంట నడుచుకుంటూ వెళ్లాలి. ఆ తర్వాత 45 నిమిషాల పాటు ఒక కొండను ఎక్కి దిగాల్సి వచ్చేది. కేవలం మూడు నిమిషాల నిడివి గల సీన్‌కు నాలుగు రోజులు షూట్ చేశాం. ఇక వాతావరణం కూడా చాలాసార్లు ఇబ్బందిపెట్టేది. ఈ విషయంలో ప్రొడక్షన్ టీమ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. వర్షం మొదలైన నిమిషాల్లోనే అంతా క్లియర్ చేసేవాళ్లు. ఒకసారి భారీ వర్షం కారణంగా మేము నిర్మించిన బ్రిడ్జ్ కూడా కొట్టుకుపోయింది. దీంతో వారం పాటు అడవిలోనే ఉండాల్సివచ్చింది. ఇలా మొత్తం 200 రోజులు షూటింగ్ చేశాం అని అరవింద్ కశ్యప్ చెప్పుకొచ్చారు.

# కాంతారా మూవీ అద్భుతంగా ఉంది

### కేంద్రమంత్రి కుమారస్వామి కితాబు

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 సినిమా చూసిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రశంసల జల్లు కురిపించారు. కాంతార చిత్రాన్ని తన సతీమణి అనిత కుమారస్వామితో కలిసి న్యూఢిల్లీలో వీక్షించిన కుమారస్వామి.. సినిమా చూసిన అనంతరం ఆయన తన సంతోషాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంతార: చాప్టర్ 1 చిత్రాన్ని అద్భుత కళాఖండంగా అభివర్ణించారు. కాంతార అనేది కన్నడ అస్థిత్వాన్ని గొప్పగా అద్భుతంగా ఆవిష్కరించిన వేడుక. ఇది మన సాంస్కృతిక సారాన్ని హృదయాన్ని హత్తుకునే విధంగా, అత్యంత వాస్తవికంగా చిత్రీకరించింది. ఈ సినిమా తనను విపరీతంగా ఆకట్టుకుందని తెలిపాడు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు రిషబ్ శెట్టితో పాటు చిత్ర బృందానికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపాడు. 2022లో సంచలనం సృష్టించిన 'కాంతార' చిత్రానికి ఇది ప్రీక్వెల్‌గా వచ్చింది. 8వ శతాబ్దంలో కదంబుల రాజ్యం కాలంలో జరిగే ఈ కథలో 'కాంతార' గిరిజన తెగ వారి భూమిని ఈశ్వరుడి పూదోటను అక్కడి దైవిక రహస్యాలను కాపాడడం చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రంలో రిషబ్ శెట్టితో పాటు రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా అక్టోబర్ 2న థియేటర్లలో విడుదలై అన్ని భాషల్లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది.




# మాస్ జాతర నుంచి మరో పాట




### ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ

రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్




బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ప్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతనానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM